పేరుకుపోయిన మురుగు



కమలాపూర్: కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న మురుగు కాలువ ఇలా మురుగు, చెత్తా చెదారంతో నిండిపోయి కంపు కొడుతోంది. పందుల సంచారంతో స్థానికులు దుర్గంధాన్ని భరించలేకపోతున్నారు. వెంటనే మురుగు కాలువ శుభ్రం చేసి పందులు సంచరించకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440715635

వణికిస్తున్న వానరాలు

- మండల వ్యాప్తంగా వేలాది కోతులు
- రోజు రోజుకు పెరుగుతున్న దాడులు
- భయాందోళనలో ప్రజలు

కమలాపూర్: కొన్నేళ్ల క్రితం గ్రామాలను అలరించిన కోతులు కొంతకాలంగా హడలెత్తిస్తున్నాయి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఊరూ వాడ ఏకం చేస్తూ 'కిష్కిందకాండ' అంటే ఇదీ.. అని సినిమా చూపిస్తున్నాయి. దీంతో కోతుల బెడద భరించలేక ఇళ్లల్లోకి బయటకు రావడానికి వణికిపోతున్న జనాలు తలుపులు గడియ పెట్టుకుని భయం భయంగా గడుపుతున్నారు.

వేలాది వానరాలు..

చెట్ల నరికివేతతో ఓ వైపు అడవులు అంతరించి పోతుండగా మరో వైపు గ్రానైట్ తవ్వకాలు, బ్లాస్టింగ్‌లతో గుట్టలు కరిగిపోతున్నాయి. దీంతో ఇంతకాలం అడవులు, గుట్టల్లో స్థిర నివాసం ఏర్పర్చుకున్న వానరాలు అక్కడ తమ ఆవాసాలు కోల్పోయాయి. దీనికి తోడు వాటికి నీరు, ఆహారం కరువయ్యాయి. కొన్నేళ్ల క్రితం వాగు పరిసర ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పర్చుకున్న కోతులు క్రమ క్రమంగా వాటి సంతానం పెంచుకుని వేల సంఖ్యకు ఎదిగి గ్రామాల్లోకి ప్రవేశించి ఆడిందే ఆట, పాడిందే పాటగా నానా బీభత్సం సృష్టిస్తున్నాయి. వందల సంఖ్యలో ఉన్న కోతుల గుంపు కనిపించిందంటే చాలు భయంతో వణికిపోతున్న జనాలు ఇళ్ల తలుపులు గడియ పెట్టుకుని మరీ అవి పోయేదాక బయటకు రావడం లేదు. ఇప్పటి వరకు కోతుల దాడిలో మండల వ్యాప్తంగా సుమారు 150 మంది వరకు గాయపడ్డారు.




ఓ ఇంటిపై తిష్టవేసిన కోతులు

కొండెంగలతో చెక్..

కోతుల బెడదను తాళలేక శంభునిపల్లి వాసులు వేలాది రూపాయలు వెచ్చించి కొండెంగను కొనుగోలు చేసుకొచ్చారు. కొండెంగ ఉన్నంత కాలం కోతులు గ్రామానికి రాలేదని, అది చనిపోవడంతో మళ్లీ కోతుల బెడద పెరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కమలాపూర్‌కు చెందిన బలిజ రవీందర్, రైస్‌మిల్లు నిర్వాహకుడు సంపత్‌రావు కోతుల బెడద భరించలేక వేల రూపాయలు వెచ్చించి ఓ కొండెంగను కొనుగోలు చేసుకొచ్చారు.

కోతుల బెడద అరికట్టాలె..



కోతులు మందకు మంద వచ్చి ఇండ్లళ్ల పడి చిందర వందర చేత్తానయి. ఇండ్ల మీద గూనపెంకులు పీకేత్తానయి. రోజు రోజుకు కోతుల ఆగడాలు ఎక్కువై ఇంటి ముందుకు రావాలంటెనే భయమైతాంది. వెంటనే కోతుల బెడద అరికట్టాలె.

– రాంశెట్టి సంపత్, కమలాపూర్

కొండెంగ కొనుక్కచ్చుకున్నం..



ఓసారి పత్తి చేన్లకు పోతె కోతుల గుంపంత మా సుట్టు ముసురుకున్నయి. కదులితె కరుస్తమన్నట్లు గుడ్లురుము కుంట మా కొడుకు మీద పడి బట్టలన్నీ చింపేసినయి. అతికష్టం మీద ప్రాణాల్తో బయట పడ్డం. కోతుల బెడద బరించలేక ఓ కొండెంగను కొనుక్కచ్చుకొన్నం.

–బలిజ రవీందర్, కమలాపూర్

న్యూస్ బాక్స్

మంద కృష్ణ అరెస్ట్ అప్రజాస్వామికం



నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ధర్మసాగర్: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అరెస్ట్ అప్రజాస్వామికమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిలుక రవీందర్ అన్నారు. ఆయన అరెస్ట్‌కు నిరసనగా బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ ప్రజాస్వామ్యయుతంగా దీక్ష చేస్తుండగా ప్రభుత్వ ప్రోద్బలంతో ఆయనను పోలీసులు అరెస్ట్ చేయడం తగదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణపై పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుల ఉద్యమాన్ని అణచివేత ధోరణిని వీడి అఖిలపక్షాన్ని ఢిల్లీకి పంపించి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ బి.నాగేశ్వ రావుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు భరత్, గంగారపు శ్రీనివాస్, శాంతిసాగర్, దేవరాజ్, సుమన్, దయాకర్, కిషన్, సంపత్, పవన్, శ్రవన్, సుర్యహాసన్, సురేష్, మహేష్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

వేలేరులో..



ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వేలేరు మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిలుక రవీందర్ దీక్ష శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి జవక్కల ప్రభాకర్, అధ్యక్షుడు ధర్మేందర్, సుధాకర్, సారయ్య, రాజయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి: పీఆర్టీయూ భీమదేవరపల్లి మండల శాఖ క్యాలెండర్‌ను మండలంలోని కొత్తకొండలో ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తాడూరి నర్సింహాస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మదుసూదనాచారీ చేతుల మీదుగా బుధ వా రం ఆవిష్కరించారు. ఇందులో మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తౌ టం సంతోష్, నూకల శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు అజిత్‌కుమార్, సదాశివారెడ్డి, కృష్ణమూర్తి, మురళి, తిరుపతిరెడ్డి, సత్యానారాయణ ఉన్నారు.

ధర్మసాగర్‌లో...

ధర్మసాగర్: ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ 2018 సంవత్సర నూతన డైరీని బుధవారం వేలేరు మండల కేంద్రంలో జెడ్పీటీసీ సభ్యుడు కీర్తి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ జ్యోతివరలక్ష్మి దేవి చేతుమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు ఎండీ.రంజాన్, సీహెచ్‌సీ శ్రీనివాస్, రాజయ్య, రాధకిషన్‌రావు, నవీన్‌కుమార్, వెంకట్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, అనుపతి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

శిఖం భూములను స్వాధీనం చేసుకోవాలి

కమలాపూర్: మండలంలోని పంగిడిపల్లిలో ఆక్రమణకు గురైన చెరువు శిఖం భూములను స్వాధీనం చేసుకుని కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వేముల శంకర్‌లింగం అనే రైతు కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మిషన్ కాకతీయ కింద చెరువు పూడికతీత చేపట్టి పనులు పూర్తి చేయకుండానే వదిలేశారని, తన పేయ దూడ ఆ చెరువు గుంతల్లో పడి మృతి చెందిందని, దానికి నష్ట పరిహారం చెల్లించాలన్నారు. కొందరు వ్యక్తులు చెరువు శిఖం భూములు కబ్జా చేసి వ్యవసాయ పొలాలుగా మార్చారని, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

నేడు మంత్రి పర్యటన

కమలాపూర్: రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ గురువారం కమలాపూర్ మండలంలో పర్యటించనున్నట్లు ఎంపీపీ లాండిగె లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ సభ్యుడు మారపెల్లి నవీన్‌కుమార్, మండల అధ్యక్షుడు మాట్ల రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమలాపూర్, గూడూరు గ్రామాల్లో నిర్మించనున్న 'డబుల్'ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.

లోకల్ వాయిస్

ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలి



కమలాపూర్: మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి నుంచి జమ్మికుంట, హుజూరాబాద్, పరకాల, హన్మకొండ, వరంగల్ పట్టణాలకు నిత్యం విద్యార్థులతో పాటు అనేక మంది ప్రయాణిస్తుంటారు. కమలాపూర్‌లో ఆర్టీసీ బస్టాండ్ లేని కారణంగా వారంతా రోడ్డు వెంట లేదంటే షాపుల ఎదుట నిరీక్షించాల్సి వస్తోంది. ఇప్పటికైనా వెంటనే ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలి.

– ఒస్కుల యోహాన్, కమలాపూర్



ఎంసీఎ(మిడిల్ క్లాస్ అబ్బాయి


అన్నపూర్ణ థియేటర్ (ముల్కనూర్)

ఎంసీఎ(మిడిల్ క్లాస్ అబ్బాయి

సారథి కళామందిర్ (కమలాపూర్)

మంచు కురిసే వేళలో..

ఎల్కతుర్తి: మండల కేంద్రంలో బుధవారం ఉదయం దట్టమైన పొగ మంచు కురిసింది. ఉదయం 7 నుంచి 10 గంటల వరకు కురిసిన పొగమంచుతో వాహనాదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలువురు వాహనాదారులు తమ వాహనాలకు లైట్లు వేసుకొని నెమ్మదిగా వెళ్లారు.



ఎల్కతుర్తి సీఐగా రమేష్!

భీమదేవరపల్లి: ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా రమేష్ రానున్నట్లు సమాచారం. జిల్లాల పునర్విభజనలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలు వరంగల్ అర్బన్ జిల్లాలో కలిపారు. కాగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎల్కతుర్తిలో సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేసి ఈ సర్కిల్ పరిధిలో ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్, వంగర, కమలాపూర్ మండలాల పోలీస్ స్టేషన్‌లను చేర్చారు. కాగా ఇంతకాలం ఇక్కడ సీఐగా పని చేసిన కల్వకుంట్ల సతీష్‌చందర్‌రావు బదిలీలో భాగంగా కోరుట్లకు వెళ్లగా ఆదిలాబాద్ జిల్లా చెన్నూర్ సీఐగా పని చేస్తున్న రమేష్ ఎల్కతుర్తి సీఐగా రానున్నట్లు తెలిసింది. ఎల్కతుర్తి సీఐ కోసం దాదాపుగా 20 మందికి పైగా సీఐలు ప్రయత్నాలు చేసినప్పటికీ చివరకు రమేష్‌కు ఓకే అయినట్లు సమాచారం.

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

ఘనంగా జయంతి వేడుకలు

ఎల్కతుర్తి: సావిత్రి భాయి పూలే 187వ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రం శివారులో గల మోడల్ పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలు సంఘాల నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రయాణికులకు స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే స్త్రీ జాతికి విద్యనందించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరు గాంచిందని, ఆమెలా విద్యార్థులు ఉన్నత చదువులు చదివి సమాజానికి సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చదిరం నాగేశ్వర్, కామెర లక్ష్మణ్, గౌర్రె శ్రీనివాస్, రాకేష్, బొంకూరి భద్రయ్య, పాఠశా వైస్ ప్రిన్సిపాల్ నాగమణి, ఎస్ఎంసీ చైర్మన్ సోరుపాక రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధర్మసాగర్: సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో స్వేరోస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి స్వేరోస్ బాధ్యులు, స్థానిక గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్–3 ఎంపీటీసీ సభ్యురాలు గుర్రపు సుప్రజ, స్వేరోస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొడ్డు ప్రసాద్, డిస్ట్రిక్ట్ జాయిట్ సెక్రటరీ మినుముల సురేష్, మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు ఇమ్మడి సరిత, జువ్వాజి కిషన్, బొడ్డు లెనిన్, ఇనుగాల మల్లేషం, కొలిపాక రవీందర్, ముప్పారపు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ధర్మసాగర్‌లో..

వేలేరులో...

సావిత్రిబాయి పూలే జయంతిని వేలేరు మండలం పీచర హైస్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు హెచ్ఎం. సంధ్యశ్రీ, శారద, మంజులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ పిట్టల సతీష్, ఉపాధ్యాయులు సోమేశ్వర్ రావు, రమేష్ పాల్గొన్నారు.

కమలాపూర్: మండలంలోని మర్రిపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వేరోస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి మహేందర్, సీఆర్‌ఓలు శ్రీనివాస్, లెనిన్, జిల్లా ఈసీ మెంబర్ ఇనుగాల రవీందర్, స్వేరోస్ మండల, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్లను ఆదర్శంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న సర్పంచ్ తోట స్రవంతి

ధర్మసాగర్: స్వచ్ఛందంగా గ్రామీణ ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలను క్రమం తప్పకుండా చేపడుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల సర్పంచ్ తోట స్రవంతి అన్నారు. బుధవారం జేఎంజే జూనియర్, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించనున్న ఎన్ఎస్ఎస్ క్యాంప్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక హైస్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సుమారు పది రోజుల పాటు గ్రామంలో ఉంటూ విద్యార్థులు పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించడంతో పాటు, సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు క్యాంప్ సందర్భంగా ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూస్తామని ఆమె తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఎంజే కళాశాల సిస్టర్లు శౌరీలు, సునీల, శైని, ఇన్నమ్మ, పాఠశాల హెచ్ఎం. వెంకటేశ్వర్‌రావు, గ్రామ ఉపసర్పంచ్ సమ్మిరెడ్డి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద సేవా సమితి నూతన కార్యవర్గం

కమలాపూర్: మండలంలోని గూడూరులో వివేకానంద సేవా సమితి నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు సమితి గౌరవ అధ్యక్షుడు పాక కుమారస్వామి తెలిపారు. అధ్యక్షుడిగా గాలీబు శివకుమార్, ఉపాధ్యక్షులుగా బండి వినయ్, సాగర్, ప్రధాన కార్యదర్శిగా వంగ శరత్, కోశాధికారిగా భాష బోయిన అఖిల్, కార్యదర్శిగా పాక రమేష్, సలహాదారులుగా భాషబోయిన కార్తీక్, పాక వెంకటేష్, బండి హరీష్, తెప్ప శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

పోస్టర్ ఆవిష్కరణ

భీమదేవరపల్లి: టీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జరుగనున్న రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరుతూ టీఎమ్మార్పీఎస్ నాయకులు మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఇందులో టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అంబాల చక్రపాణి, నాయకులు నల్లగొండ నాగరాజు, మాడ్గుల వెంకట్రాజం, మాడ్గుల వీరస్వామి, కొమ్ముల రవీందర్, చిట్టంపల్లి స్వామి, కొమ్ముల నగేష్ ఉన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

కమలాపూర్: చదువులో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థినులకు ఉపకార వేతనాలు అందజేసి ప్రోత్సహించడం అభినందనీయమని ఎంపీపీ లాండిగె లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ మారపెల్లి నవీన్‌కుమార్ అన్నారు. కెనరా బ్యాంకు హన్మకొండ సర్క్యూట్ హౌస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని గూడూరు ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతూ చదువులో ప్రతిభ కనబరుస్తున్న ఎస్సీ విద్యార్థినులకు బుధవారం ఆయన ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 4, 5, 6, 7 తరగతులకు చెందిన కాంపెల్లి మౌనిక, గాజుల మమత, కుమ్మరి వైష్ణవి, కుమ్మరి దివ్యలకు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున, 8, 9వ తరగతులకు చెందిన గోల్కొండ అర్చన, కుమ్మరి పూజితలకు రూ.5 వేల చొప్పున ఉపకార వేతనాలు అందజేశారు. కెనరా బ్యాంకు ఏజీఎం పీవీ రావు మాట్లాడుతూ పేద విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో మరింత ప్రతిభ కనబర్చాలని కోరారు. సర్పంచ్ అంకతి విజయ సాంబయ్య, ఉపసర్పంచ్ పాక కుమారస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ కుమారస్వామి, ఎస్ఎంసీ కో ఆప్టెడ్ మెంబర్ ఎ.సాంబయ్య, కెనరా బ్యాంకు డీఎంలు సత్యనారాయణ, వాసు, వీరన్న, హెచ్ఎంలు శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపకార వేతనాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

టీఆర్ఎస్ నాయకుల సంబురాలు

ధర్మసాగర్: స్టేట్ మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్‌గా రాజారపు ప్రతాప్‌ను ప్రభుత్వం నియమించిన సందర్భంగా ఆయన స్వగ్రామ పెద్దపెండ్యాలలో బుధవారం టీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున బాంబులు కాల్చి, స్వీట్లు పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారపు యాదగిరి, మల్లేష్ యాదవ్, యాట నాగరాజు, దేవయ్య, యూత్ నాయకులు బత్తిని రాజు, చిర్ర శ్రీకాంత్, పాశం సురేష్, మహేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణను విడుదల చేయాలి

ఎల్కతుర్తి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా బుధవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. అంబాల రవీందర్, బాబు, మేకల రవిందర్, సంపత్, కిరణ్, సతీష్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

అంశం: గాలికుంటు నివారణ టీకాలు

అరుకాల బాలకృష్ణ, పశువైద్యాధికారి, కమలాపూర్



కమలాపూర్:

ప్రశ్న: కమలాపూర్ మండల వ్యాప్తంగా పశువులు మొత్తం ఎన్ని ఉన్నాయి?

జవాబు: మండల వ్యాప్తంగా మొత్తం పశువులు 10495 గేదెలు, ఆవులు, ఎద్దులు ఉన్నాయి.

ప్రశ్న: ప్రస్తుత పరిస్థితుల్లో పశువులకు సంక్రమించే వ్యాధులు, వాటి నివారణ చర్యలు ఏమిటి?

జవాబు: ప్రస్తుత పరిస్థితుల్లో పశువులకు చలి తీవ్రత తప్ప ఎలాంటి వ్యాధులు సోకవు.

ప్రశ్న: ప్రభుత్వం నుంచి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సక్రమంగా సరఫరా అవుతున్నాయా? ఏడాదికి ఎన్నిసార్లు సరఫరా అవుతున్నాయి?

జవాబు: ప్రభుత్వం నుంచి ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సక్రమంగా సరఫరా అవుతున్నాయి. ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో ఏడాదికి రెండు సార్లు సరఫరా అవుతున్నాయి.

ప్రశ్న: మండలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందా? ఎప్పటి వరకు పూర్తవుతుంది?

జవాబు: మండలంలో డిసెంబర్ 29 నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. జనవరి 13వ తేదీ వరకు టీకాల పంపిణీ కార్యక్రమం పూర్తవుతుంది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 99 శాతం గాలికుంటు వ్యాధి అదుపులోకి వచ్చింది. ఇదే చివరి విడత పంపిణీ కార్యక్రమం.

ప్రశ్న: రైతులకు మీరిచ్చే సలహాలు, సూచనలు ఏమిటి?

జవాబు: పశువులను చలి తీవ్రత నుంచి కాపాడుకోవడానికి అవసరమైన జాగ్రత్తలు పాటించారు. ముఖ్యంగా దూడలు, పాలిచ్చే పశువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఉచిత టీకాల పంపిణీ ఇదే చివరి విడత కనుక అన్ని పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి.

హలో సాక్షి..
వరంగల్/దేశాయిపేట : 9705346410,
వరంగల్ లీగల్ : 9603906780
వరంగల్ అర్బన్/చౌరస్తా : 9849432144,
కాశిబుగ్గ/వరంగల్ సిటీ : 9705346424
రైల్వేగేట్/ కరీమాబాద్ : 9705346417,
ఖిలా వరంగల్ : 9849248535,
ఎంజీఎం/రామన్నపేట : 9704458273,
ఐనవోలు : 9705346384



న్యూస్ బాక్స్

మైనారిటీ కమిషన్ సభ్యుడిగా కట్టయ్య



కరీమాబాద్: నగరంలోని కరీమాబాద్‌కు చెందిన దళితరత్న బొమ్మల్ల కట్టయ్య తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ మెంబర్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా బొమ్మల్ల కట్టయ్య మాట్లాడుతూ తనకు వచ్చిన పదవి ద్వారా మైనార్టీల సంక్షేమం కోసం పాటు పడతానన్నారు.

పోలీసుల కళాజాత

ఐనవోలు: మండలంలోని కొండపర్తిలో మంగళవారం రాత్రి పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో మువత మేలుకో భవిష్యతును ఎంచుకో అంటూ గీతాలు ఆలపించారు. సీపీ సుధీర్‌బాబు ఆదేశాల్లో భాగంగా జాగృతి బృందం నాయకురాలు ఏఎస్సై నాగమణి నేతృత్వంలో పాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. యువత వ్యసనాలకు బలి కావద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తదితర అంశాలను పాటల రూపంలో నృత్య ప్రదర్శనతో గ్రామస్తులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఐనవోలు ఎస్సై అశోక్‌కుమార్, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రోడ్లపై గుంతలు పూడ్చాలి



ఐనవోలు: గ్రామంలోని ప్రధానవీధిలో గుంతలుపడి దుమ్ము రేగడంతో పాటు గుంతల్లో నీరు నిలిచి దోమలు ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి బీటీ రోడ్డు వేయాలి.

- వనం సారయ్య, వనమాల కనపర్తి

డ్రెయినేజీలు నిర్మించాలి



ఐనవోలు: గ్రామంలోని వీధుల్లో రోడ్ల తో పాటు డ్రెయినేజీలు ఏర్పాటుచేసి మురికినీరు లేకుండాచేయాలి. వీధిదీపాలు ఎక్కడా వెలగడం లేదు. వీధి దీపాలు వెలిగించి ప్రజలకు సౌకర్యం కల్పించాలి.

- ఎండీ రజాక్, వనమాల కనపర్తి

పర్యవేక్షణ కరువు

- అంతర్గత రహదారిపై పేరుకుపోతున్న వ్యర్థాలు
- కాలనీల్లో పందుల స్వైర విహారం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఖిలా వరంగల్: వరంగల్ 20వ డివిజన్ లోని పలు కాలనీల్లో రోజురోజుకు పారిశుద్ధ్య పర్యవేక్షణ లోపిస్తుంది. శాంతినగర్, లక్ష్మీనగర్, ఏకశిలనగర్, శాకరాసికుంట, విద్యానగర్‌కాలనీల్లో అంతర్గత రహదారుల ఇరువైపులా చెత్త చెదారంతో నిండిపోతున్నాయి. రోజుల తరబడి రోడ్లపై చెత్తా చెదారం తొలగింపునకు నోచుకోవటం లేదు. చెత్త తొలగింపుపై నగరపాలక సంస్థ కార్మికులకు చిత్తశుద్ధి కొరవడింది. ఇక్కడ పందుల బెడద ఎక్కువగా ఉంది. రహదారులపై అడ్డదిడ్డంగా తిరుగుతుండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురువుతున్నారు. అంతేగాక స్థానికులు వ్యాధుల భారీన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పందులను నగరానికి దూరంగా తరలించాలని స్థానికులు కోరుతున్నారు.



విద్యానగర్ ప్రధాన రహదారిపై స్వైరవిహారం చేస్తున్న పందులు



ఇళ్ల మధ్యన ఉన్న మురుగునీటి గుంత

సాక్షి ఫోకస్

పందుల నివారణకు చర్యలు తీసుకోవాలి



డివిజన్ అంతర్గత కాలనీల్లో పందులు అధికంగా ఉన్నాయి. రహదారులపై గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. అధికారులు స్పందించి పందులను నగరానికి దూరంగా తరలించాలి.

- లక్ష్మీ, విద్యానగర్ కాలనీ

దోమల మోత భరించలేకపోతున్నాం



కాలనీల్లో కచ్చ డ్రెయినేజీలు, రోడ్లపైన చెత్తా చెదారం ఉండడంతో దోమలు ఎక్కువ అవుతున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు ఫాకింగ్ చేపట్టడం లేదు. వెంటనే అధికారులు స్పందించి ఇందుకు చర్యలు తీసుకోవాలి.

- విజయ, లక్ష్మీనగర్

పార్టీ బలోపేతానికి పనిచేయకపోతే తొలగిస్తాం

కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ అధ్యక్షుడు శ్రీనివాస్



కాంగ్రెస్‌లో చేరిన వారికి సభ్యత్వం అందజేస్తున్న శ్రీనివాస్, శ్రీహరి

వరంగల్ చౌరస్తా: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేయని డివిజన్ అధ్యక్షులను గుర్తించి బాధ్యతల నుంచి తప్పిస్తామని గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వరంగల్ చౌరస్తాలోని 26వ డివిజన్‌లో వరంగల్ తూర్పు నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్, డివిజన్ అధ్యక్షులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాజాగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎండీ పురుకాన్‌కు సభ్యత్వాన్ని అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు రాజనాల శ్రీహరి మాట్లాడుతూ ఈనెల 15వ తేదీలోగా డివిజన్ బూత్ కమిటీలు, బ్లాక్ కమిటీలు, సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ల పేర్లను సేకరించి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి అందజేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో మంద వినోద్ కుమార్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, నాయకులు మహ్మద్ అయూబ్, బాషాపాక సదానందం పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

కాశిబుగ్గ: వరంగల్ వెంకట్రామ జంక్షన్ దయానందకాలనీలోని శ్రీకనకదుర్గామాతా దేవాలయంలో ఆలయ చైర్మన్ మీసాల ప్రకా ష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా అ య్యప్ప పడిపూజ నిర్వహించారు. అనంతర ం స్వాములతో పాటు స్థానిక భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



కాశిబుగ్గ: అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న స్వాములు

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు..

ఖిలా వరంగల్: వరంగల్ 18వ డివిజన్ విశ్వనాథ్‌కాలనీలోని అభయాజంనేయస్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేకపూజలు జరిగాయి. ఆలయ ప్రధాన పూజారి, వేదపండితుల జాగర్లపూడి కోటయ్య శర్మ, ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ ఆధ్వర్యంలో స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అయ్యప్ప మాలదారులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించున్నారు. కార్యక్రమంలో సమ్మయ్య, వాసు, శేఖరయ్య ఉన్నారు.

టీఎన్‌జీఓస్ రూరల్ అధ్యక్షుడికి సన్మానం

కాశిబుగ్గ: టీఎన్‌జీఓస్ రూరల్ అధ్యక్షుడిగా ఎన్నికైన మెడికల్ ఉద్యోగి, కాశిబుగ్గకు చెందిన గజ్జెల రాంకిషన్‌ను కాశిబుగ్గ 13వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం పుష్పగుచ్ఛం అందచేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, రాజ్‌కుమార్, ఎర్ర మధు, శ్రీకాంత్, పెరుమాండ్ల రవి మనోజ్, రవి, కిశోర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలి



ఎమ్మెల్సీ మురళీధర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న బాధ్యులు

కరీమాబాద్: ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం కన్వీనర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును సంఘం బాద్యులు కలిశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంఘం తరపున వినతిపత్రం అందించారు. ప్రతి ఉద్యమకారుడికి రూ.10 వేల ఫించన్, రూ.10 లక్షల సబ్సిడీ రుణాలు ఇప్పించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో కుందారపు రాజేందర్, నెల్సన్, మెంతుల యాదగిరి, కందుకూరి చంద్రమోహన్, శంకేశి లింగమూర్తి, కేతిరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో లారీ రాకపోకలను నిషేదించాలి

రామన్నపేట: వరంగల్ నగరంలోని ఎంజీఎం నుంచి పోతనరోడ్డు మార్గాన లారీ రాకపోకలను నిషేదించాలని అంబేద్కర్ యూత్ సభ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక కార్పొరేటర్ గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు శివకుమార్, వీరమని, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

దడువాయి మృతికి సంతాపం

కాశిబుగ్గ: వరంగల్ వ్యవసాయ మార్కెట్లో పనిచేసిన కాశిబుగ్గకు చెందిన మాజీ దడువాయి ఈగ సదానందం(56) అనారోగ్యానికి గురై బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ బయ్యస్వామి, దడువాయి యూనియన్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రాజేందర్, అప్పని కృష్ణ, పార్శి క్రిష్ణ, కడమంచి మురళి, ఈటల దేవేందర్, సంపత్, వేముల నాగరాజు ఉన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు: మండలంలోని ముల్కలగూడెం గ్రామానికి చెందిన సీనియర్ టీఆర్ఎస్ నాయకుడు రామోజు సతీష్ తల్లి సత్యమ్మ(105) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రమేష్ ముల్కలగూడేనికి చేరుకుని సత్యమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ వలిజె లక్ష్మి, ఎంపీటీసీ రామిండ్ల స్వప్న వెంకటస్వామి, ఊకంటి వనంరెడ్డి, ఇండ్ల నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

బెటాలియన్‌లో నూతన సంవత్సర వేడుకలు

మామునూరు: ఖిలావరంగల్ మండలం మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లో అడిషనల్ కమాండెంట్ చర్జీ,అసిస్టెంట్ కమాండెంట్ అంజయ్య ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ వెంకట్రాములు, ఆర్ఐలు భిక్షపతి, కార్తీక్, విజయ్, సాంబయ్య, రిటైర్ సిబ్బంది రంగరాజు ప్రకాశ్, జోగిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

కాశిబుగ్గ: వరంగల్ ఎల్బీనగర్‌లోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో బుధవారం 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఐఎఫ్‌టీయూ అధ్యక్ష, కార్యదర్శులు ఆరెల్లి క్రిష్ణ, ఎం.శ్రీనివాస్, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.రాజేందర్, నాయకులు జీ.దయాకర్, అప్పారావు, రాజు, శ్రీధర్, బయ్యన్న, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి వెంకట్‌రెడి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

ఐనవోలు: మండలంలోని పంథినికి చెందిన రైతు ఎల్లయ్య తన పొలంలో బుధవారం దుక్కిటెద్దులతో దున్నుతున్నాడు. ఈ సమయంలో విద్యుత్ స్తంభం సపోర్టు తీగకు విద్యుత్ సరఫరా అయింది. దీంతో దుక్కిటెద్దు ఆ తీగకు తాకి విద్యుదాఘాతానికి గురై మృతి చెందిం ది.

అంధకారంలో స్టేషన్ టాయిలెట్స్

రైల్వేగేట్: వరంగల్ రైల్వేస్టేషన్‌లోని ప్లాట్ ఫామ్–1వైపు ఉన్న సాధారణ వేయిటింగ్ హాల్‌లోని టాయిలెట్స్ గదుల్లో విద్యుత్ లేక అంధకారంగా ఉన్నాయి. బుధవారం టాయిలెట్స్‌కు వెళ్లే ప్రయాణికులు చీకట్లో అవస్థలు పడాల్సి వచ్చింది. ఈ విషయమై నిర్వాహకులు శ్రీనాథ్‌ను వివరణ కోరగా టాయిలెట్స్‌కు సంబంధించిన విద్యుత్ మీటర్ రీచార్జి చేయించకపోవడం వల్ల విద్యుత్ సరఫరా నిలిచి పోయిందన్నారు.

ఏఎస్సైలుగా పదోన్నతి పొందిన ముగ్గురు రిలీవ్

రైల్వేగేట్: నగరంలోని వరంగల్ రైల్వే పోలీస్టేషన్(జీఆర్‌పీ)లో హెడ్ కానిస్టేబుల్స్‌గా విధులు నిర్వర్తిస్తూ ఏఎస్సైలుగా ఇటీవల పదోన్నతి పొందిన పూస నర్సింహస్వామి, ఎం.రమేష్, ఉమర్ జీఆర్‌పీ నుంచి బుధవారం రిలీవయ్యారు. ఈ మేరకు సీఐ జూపల్లి వెంకటరత్నం రిలీవ్ ఆర్డర్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్సై పరశురాములు, రాజేందర్, సదా నందం, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పల నిరీక్షణ..

రైల్వేగేట్: భక్తి శ్రద్ధలతో శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు రైళ్లు ఆలస్యంగా రావడంతో రైల్వేస్టేషన్‌లోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంచు కారణంగా కేరళ, రబ్దిసాగర్ రైళ్లతో పాటు కోర్బా, ఏపీ ఎక్స్‌ప్రెస్‌లు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీం తో అయ్యప్పస్వాములు స్టేషన్ ప్లాట్‌ఫాం మీదనే రైళ్లకోసం ఎదరుచూశారు.



‘ఎస్సీ వర్గీకరణ సాధించే వరకూ ఉద్యమం’

ఐనవోలు: ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకు ప్రభుత్వం ఎన్ని అణచివేతలు చేసినా ఉద్యమాలు ఉధృతం అవుతాయని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి బచ్చలికూరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఐనవోలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, ప్రధాన రహదారిపై రాస్తారోకో చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో చంద్రమౌళి, ఇస్రం బాబు, లాజరు, కర్ణాకర్, బి బాబు, ప్రవీన్, దాసు, రమేష్, మల్లేశం, వేణు, జి.బాబు, ఎలయ్య, పూల, కొంరయ్య, రెజినా, కట్టయ్య, శ్రీను, కుమారస్వామి, సురేష్ పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలేకు ఘన నివాళి



వరంగల్: అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు



కరీమాబాద్: కార్పొరేటర్లు, మహిళలను సన్మానిస్తున్న బీసీ సంక్షేమ సంఘం బాధ్యులు



ఖిలా వరంగల్: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీఆర్ఎస్ నాయకుడు బిల్లా శ్రీకాంత్

వరంగల్: మహోన్నతమైన మహిళా శక్తి సావిత్రబాయి పూలే కృషి వల్లనే దేశంలోని మహిళలకు చదువుకునే అవకాశం దక్కిందని ఉమ్మడి వరంగల్ జిల్లా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దేశిని లక్ష్మీనారాయణ అన్నారు. పోచమ్మమైదాన్‌లోని లయీస్ బ్రెయిలీ అంధుల పాఠశాలలో తెలంగాణ వాకర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే 185వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో గవర్నర్ గోపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్, అనిల్, రమేష్, శ్రీనివాస్, జన్ను పద్మారావు, ఆదినారాయణ, కిషన్, రాజు, గోపాల్, గిరిజ, దామోదర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కరీమాబాద్: నగరంలోని ఉర్సు దర్గా ప్రాంతంలో బుధవారం సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి చీర భరత్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సావిత్రభాయి పూలె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్లు మేడిది రజిత, మరుపల్ల భాగ్యలక్ష్మి, కేడల పద్మ, ఐద్వా నాయకురాలు నలిగంటి రత్నమాల, చైల్డ్ వెల్ఫేర్ ప్రతినిధి తిరుకొవ్వొల్లూర్ పావని, తెలంగాణ ఉద్యమ నాయకురాలు నేల్ల(వంటల) మల్లమ్మ, అచ్చ లక్ష్మి, రహిమున్నీసా బేగంలను ఘనంగా సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి చీర భరత్‌కుమార్, బైరి వంశీ, చీర మోహన్, ఆడెపు నగేష్, కుడికాల పురుశోత్తం, సురేష్, రంజిత్, సురేష్‌బాబు పాల్గొన్నారు.

దేశాయిపేటలో..

దేశాయిపేట: కొత్తవాడలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ దళిత విద్యార్థి అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, బిర్రు శ్రీకాంత్, కన్నాల రవికుమార్, గాదె రవీందర్, మండల శంకర్ ఉన్నారు.

జువైనల్ హోంలో..

ఆటోనగర్‌లోని జువైనల్ హోంలోని విద్యార్థుల సమక్షంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీకేఎం కాలేజీ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతం సారంగపాణి, అసోసియేషన్ ప్రతినిధులు జంగా గోపాల్‌రెడ్డి, గ్యాస్ గంగాధర్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గలో..

కాశిబుగ్గ: స్వేరోస్ ఇంటర్నేషనల్, యువజ్యోతి యూత్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ 9వ డివిజన్ యాకుపురాలోని ట్రైబల్ వెల్ఫేర్ ఉన్నత పాఠశాలలో సంఘ సేవకురాలు, ఆదర్శమూర్తి సావిత్రి బాయిపూలే 127వ జయంతిని విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హైకోర్టు న్యాయమూర్తి బరుపాటి రవిరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ రీజినల్ కో–ఆర్డినేటర్ డీఎస్.వెంకన్న హాజరై సావిత్రి పూలే చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహేశ్వర్, ల్యాదెళ్ల సుశీల్ కుమార్, భరత్, జాన్, సుమన్, వాసు, జయాకర్, లడ్డు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

సాహితీ హైస్కూల్‌లో..

ఖిలా వరంగల్: సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బుధవారం తూర్పుకోటలో సాహితి హైస్కూల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీఆర్ఎస్ నాయకుడు బిల్లా శ్రీకాంత్ హాజరై సావిత్రిపూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు విష్ణుదేవ్, సాయిలు, భగవత్ వర్మ, మహేందర్, రజిత, మమత, విజయలక్ష్మీ, స్వాతి, సుమశ్రీ, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

రామన్నపేటలో..

రామన్నపేట: 17వ డివిజన్‌లో బుధవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సావిత్రి జ్యోతిరావుపూలే 187 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి సావిత్రిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ మంద వినోద్, కొత్తపల్లి శ్రీనివాస్, మహ్మద్ అయూబ్, రాష్ట్ర కార్యదర్శి పసునూటి సువర్ణ, రవి పాల్గొన్నారు.

తిమ్మాపూర్‌లో..

న్యూశాయంపేట: నగరంలోని ఖిలావరంగల్ మండలం తిమ్మాపూర్‌లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఏకశిల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన 98 సంవత్సరాల వృద్ధురాలు చింత అయిలమ్మ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మ్యాకల సూరయ్య, దుసేల్లి కాంత, ఎలిషా, కొమ్ము వెంకటమ్మ, సరోజన, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు: సావిత్రి భాయి పూలే 187వ జయంతి వేడుకలు బుధవారం మండలంలోని పంథిని గ్రామంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి మహేందర్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం గ్రామాధ్యక్షుడు సమ్మెట సాంబమూర్తి, మండల శాఖ అధ్యక్షుడు అమరవాది రవి, నాయకులు మధు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలు: నివాళులర్పిస్తున్న నాయకులు



రామన్నపేటలో..



కాశిబుగ్గలో..



న్యూస్ బాక్స్

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

మడికొండ: శ్రీరాముడి జన్మ నక్షత్రమైన 'పునర్వసు' సందర్భంగా బుధవారం మెట్టుగుట్టపై గల రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. స్వామివారికి మూలమంత్ర హోమం చేశారు. ఈఓ నర్సింహారావు, చైర్మన్ శ్రీనివాస్, పూజారులు రామాచారి, విష్ణువర్ధనాచార్యులు, రాగిచేడు అభిలాష్‌శర్మ, పారుపల్లి సత్యనారాయణశర్మ, మల్లికార్జునశాస్త్రి పాల్గొన్నారు.

కట్టయ్యకు సన్మానం

న్యూశాయంపేట: మైనారిటీ కమిషన్ రాష్ట్ర సభ్యుడిగా నియామకమైన బొమ్మల్ల కట్టయ్యను డీబీఎఫ్ నేతలు నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో బుధవారం ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు చుంచు రాజేందర్, నాయకులు లెనిన్ రాజు, సునీల్, అంబేద్కర్, కిరణ్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

రోడ్లపైనే మురుగునీరు



జులైవాడ: 38వ డివిజన్ పరిధిలోని దీన్‌దయాళ్‌నగర్‌లో డ్రెయినేజీలు సక్రమంగాలేక రోడ్లపైనే మురుగునీరు పారుతోంది. దీంతో కాలనీలోని రోడ్లన్నీ పాడైపోతున్నాయి. డివిజన్ అభివృద్ధిపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలి.
– నీల కరుణాకర్, 38వ డివిజన్

మరమ్మతులు చేపట్టాలి



దీన్‌దయాళ్‌నగర్‌లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. రోడ్డంతా బురదమయమవుతోంది. ద్విచ్రవాహనాలు వెళ్లడం లేదు. అధికారులు పట్టించుకోవడం లేదు. వెంటనే మరమ్మతులు చేయాలి.
– రామోజు ప్రవీణ్‌కుమార్, దీన్‌దయాళ్‌నగర్



రోడ్డుపై పేరుకుపోయిన చెత్త



డ్రెయినేజీ లో వేసిన సెలూన్ వ్యర్థాలు

దుర్వాసన వస్తోంది



డ్రెయినేజీల్లో చెత్తతో పాటు సెలూన్ వ్యర్థాలను వేస్తున్నారు. దీంతో మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. సాయంత్రం అయితే దోమల స్వైరవిహారంతో ఒక్క క్షణం ఉండలేకపోతున్నాం. మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవడంలేదు.
– సీహెచ్ నరేందర్, కాకాజీకాలనీ

నిధుల లేమితో నిలిచిన అభివృద్ధి



నిధుల లేమితోనే డివిజన్‌లో చాలా అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం. రెండేళ్ల క్రితం చేపట్టిన నాలాపై స్లాబ్ పనులు కోర్టు వివాదంతో నిలిచిపోయాయి. కుడా ఆధ్వర్యంలో చేపట్టిన అసంపూర్తి పనులపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లా. మరో రెండు, మూడు నెలల్లో పూర్తి చేద్దామని తెలిపారు.
– వేముల శ్రీనివాస్, కార్పొరేటర్

దుర్గంధభరితం

కాకాజీ కాలనీలో సమస్యల తిష్ట
- అధ్వానంగా అంతర్గత రోడ్లు
- డ్రెయినేజీల్లో సెలూన్ వ్యర్థాలు
- రోడ్లపైనే పేరుకుపోతున్న చెత్తాచెదారం

హన్మకొండ చౌరస్తా:

హన్మకొండ 39వ డివిజన్‌లోని కాకాజీకాలనీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ఈ ప్రాంతంలో ఆస్పత్రులు ఎక్కువగా ఉండడంతో వైద్యం కోసం జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి నిత్యం వందల సంఖ్యలో కాకాజీకాలనీకి వస్తుంటారు. అంతేకాకుండా నిత్యం జనంతో కిక్కిరిసిపోయే హన్మకొండ చౌరస్తాకు సమీపంలోనే ఉండడం.. ఆ పక్కనే జిల్లా బస్టాండ్ ఉండడంతో వాహనాల రద్దీ కూడా ఎక్కువగా ఉంటుంది. కాకాజీకాలనీలో పదికి పైగా అంతర్గత రోడ్లు ఉన్నాయి. అయితే అవన్నీ దాదాపు దశాబ్దకాలం క్రితం నిర్మించినవే కావడంతో కంకరతేలి, గుంతలపడి అధ్వానంగా మారాయి. రెండేళ్ల క్రితం కాలనీలోని గోమతి ఆస్పత్రి నుంచి జుబేర్ బుక్‌స్టాల్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. కాగా ఈ విస్తరణలో భాగంగా నాలాపై స్లాబ్ నిర్మించారు. సీసీ రోడ్డు నిర్మించిన అధికారులు అసంపూర్తిగానే వదిలేశారు. కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలను తొలగించకుండానే రోడ్డు నిర్మించగా, కొంతమేర రోడ్డు వేసి వదిలేశారు. రెండేళ్లు గడుస్తున్నప్పటికీ అభివృద్ధి పనులను ఇంకా పూర్తి చేయలేదు. నాలాపై స్లాబ్ వేయకుండానే వదిలేశారు.

గుట్టలుగా పేరుకుపోతున్న చెత్త

కాకాజీకాలనీలోని వీధుల్లో డస్ట్‌బిన్లను ఏర్పాటు చేయకపోవడంతో చెత్తను రోడ్డుకు ఇరువైపులా పడేస్తున్నారు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు.

దీనికి తోడు సెలూన్ల వ్యర్థాలను డ్రెయినేజీల్లో వేస్తుండడంతో మురుగునీరు సాఫీగా వెళ్లకుండా నిలిచిపోయి దోమల బెడద తీవ్రం అవుతుందని స్థానికులు చెబుతున్నారు.

రోడ్లపైనే వాహనాల పార్కింగ్

అసలే ఇరుకైన కాలనీ.. రోడ్ల వెంట కార్లు, ఇతర వాహనాలను నిలుపుతుండడంతో అటుగా వెళ్లే ఇతర వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. విజయ టాకీస్ నుంచి వరంగల్ ఆర్టీసీ 2 డిపో వరకు, గోమతి ఆస్పత్రి నుంచి జుబేర్ వరకే కాకుండా అంతర్గత రోడ్లలో వాహనాలను నిలుపుతుండడంతో ఆస్పత్రులకు వచ్చే అంబులెన్స్‌లకు అంతరాయం కలుగుతోందని వాపోతున్నారు.

పాఠశాలల అభివృద్ధిలో ఎస్‌ఎంసీల పాత్ర కీలకం

విద్యారణ్యపురి: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ పాత్రే కీలకమని సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) సెక్టోరియల్ ఆఫీసర్ రమాదేవి అన్నారు. బుధవారం హన్మకొండలోని ఎంఆర్‌సీ భవనంలో మండలంలోని స్కూల్ మేనేజ్‌మెంట్ చైర్మన్లు, హెచ్‌ఎంలు, పీఆర్‌ఐ సభ్యులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ప్రారంభ సభలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల నమోదును పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నుంచి పాఠశాలలకు వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకునేలా ఎస్ఎంసీలు కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం సరిగా అమలవుతుందా లేదా పరిశీలించాలని చెప్పారు. హన్మకొండ ఎంఈఓ వీరభద్రనాయక్ పాల్గొన్నారు.

ధర్మదీక్ష పోస్టర్ ఆవిష్కరణ

హసన్‌పర్తి: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న గజ్వేల్‌లో నిర్వహించనున్న ఆయుత ధర్మ దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం చింతగట్టు క్యాంపులో ఆవిష్కరించారు. దేవాదుల ఎస్ఈ చిట్టిరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని సాధించడమే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. టీఎస్‌సీపీఎస్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ కందుల జీవన్‌కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్వర్, జిల్లా అధ్యక్షుడు రాంబాబు, జ్యోతి, హరికుమార్, శేషగిరి, రఘుపతి, సురేందర్‌రెడ్డి, నరేందర్, అనంతుల శ్రీనివాస్, రాజమౌళి పాల్గొన్నారు.

'దళితుల విజయ యాత్రపై దాడి సిగ్గుచేటు'

న్యూశాయంపేట: మహారాష్ట్రలోని భీమాకోరేగావ్‌లో దళిత వీరుల విజయయాత్రపై ఆర్‌ఎస్‌ఎస్ హిందూ మతోన్మాదులు దాడులు చేయడం సిగ్గుచేటని, రాహుల్ పటంగల్ మృతికి కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇలాంటి దాడులు పునారావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంపూర్ణ, అనిల్, రాజు లెనిన్, కిరణ్, మన్మథ, సాగర్, రవి, బాబు, గాజుల రాజు పాల్గొన్నారు.

ఏఎస్సైలుగా పదోన్నతి పొందిన ముగ్గురు రిలీవ్

రైల్వేగేట్: నగరంలోని వరంగల్ రైల్వే పోలీస్‌స్టేషన్ (జీఆర్‌పీ)లో హెడ్ కానిస్టేబుల్స్‌గా విధులు నిర్వర్తిస్తూ ఏఎస్సైలుగా ఇటీవల పదోన్నతి పొందిన పూస నర్సింహస్వామి, ఎం.రమేష్, ఉమర్ జీఆర్‌పీ నుంచి బుధవారం రిలీవయ్యారు. ఈ మేరకు సీఐ జూపల్లి వెంకటరత్నం రిలీవ్ ఆర్డర్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్సై పరశురాములు, రాజేందర్, సదానందం, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంను కలిసిన టీఆర్ఎస్ నాయకులు

జులైవాడ: హన్మకొండ 38వ డివిజన్ టీఆర్ఎస్ నాయకులు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరిని బుధవారం హన్మకొండ టీచర్స్‌కాలనీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ పార్టీ ఉపాధ్యక్షుడు కాసోజు నరేందర్, ప్రధాన కార్యదర్శి దేవులపల్లి నాగరాజు, కిశిడి శ్యాంసుందర్, శ్రీనివాస్‌నగర్ వాసులు ఉన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

హసన్‌పర్తి: పత్తిపంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సమన్వయ కమిటీ మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్ కోరారు. ఈమేరకు బుధవారం భారీనీటిపారుదలశాఖ మంత్రి హరీష్‌రావును కలిశారు. మండలంలో ఈ ఏడాది పత్తి పంట పూర్తిగా దెబ్బతినడంతో పెట్టుబడులు రాలేదన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

అయ్యప్పల నిరీక్షణ..

రైల్వేగేట్: భక్తి శ్రద్ధలతో శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు రైళ్లు ఆలస్యంగా రావడంతో రైల్వేస్టేషన్‌లోనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంచు కారణంగా కేరళ, రబ్దిసాగర్ రైళ్లతో పాటు కోర్బా, ఏపీ ఎక్స్‌ప్రెస్‌లు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీం తో అయ్యప్పస్వాములు స్టేషన్ ప్లాట్‌ఫాం మీదనే రైళ్లకోసం ఎదురుచూశారు.



న్యూస్ బాక్స్

స్వాతంత్ర్య సమరయోధుడి మృతి


మెట్టయ్య(ఫైల్)

కాజీపేట: సోమిడిలో బుధవారం స్వాతంత్ర్య సమర యోధుడు కాయిత మెట్ట య్య (92) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిజాం ప్రభుత్వ పాలనకు నిరసనగా కమ్యూనిష్టులతో కలిసి పోరాడినవారిలో మెట్టయ్య ముందున్నారు. ఆ తర్వాత అప్పటి కాంగ్రెస్ నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డికి వీరాభిమానిగా ఉండేవారు. వైఎస్సార్ సీపీలోనూ కీలకపాత్ర పోషించారు. ఇటీవల అస్వస్థతకు గురైన మెట్టయ్య సోమిడిలోని స్వగృహంలో మృతి చెందారు. మెట్టయ్యకు ఇద్దరు కుమారులు, ఆరుగురు కుమార్తెలు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

హసన్‌పర్తి: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు ఆరెపల్లి పవన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా పవన్ పాల్గొని మాట్లాడుతూ అఖిల పక్ష కమిటీని ఢిల్లీకి తీసుకెళ్లి, పార్లమెంట్ సమావేశంలో బిల్లు ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజారపు భిక్షపతి, రేనుకుంట్ల దుర్గాప్రసాద్, వెంకటేష్, భాస్కర్, ఇమ్మడి ఎల్లస్వామి పాల్గొన్నారు.

కేయూ గేట్ వద్ద టీఆర్ఎస్వీ సంబురాలు

కేయూ క్యాంపస్: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌గా డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ నియామకంపై కేయూలో టీఆర్ఎస్వీ నాయకులు బుధవారం సంబురాలు నిర్వహించుకున్నారు. ఈమేరకు కేయూ మొదటి గేట్ వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు డాక్టర్ కె.సైదిరెడ్డి, డాక్టర్ కొమురయ్య, టీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, ఇన్‌చార్జి జెట్టి రాజేందర్, బాధ్యులు అరూరి రంజిత్, కలకోట్ల సుమన్, వీరస్వామి, పి.విజయ్ పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి

కేయూ క్యాంపస్: భీమాకోరేగావ్ యుద్ధ స్మారక విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న దళితులపై దాడి చేసినవారిని శిక్షించాలని కేయూ ఆల్ మాల విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాశం శ్రీనివాస్, చందు, బండారి సురేష్, విష్ణు, తిరుపతి, సుధాకర్ పాల్గొన్నారు.

శబరిమలైకి తరలిన భక్తులు

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్‌కాలనీ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో కాజీపేట నుంచి బుధవారం 26 మంది అయ్యప్పస్వామి భక్తులు శబరిమలై యాత్రకు తరలివెళ్లారు. కార్యక్రమంలో గిరిమిట్ల రాజేశ్వర్‌రావు, అనుముల శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డితోపాటు భక్తులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలేకు నివాళి


కాజీపేట: సావిత్రిబాయి చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న మహిళలు


హసన్‌పర్తి: రాంబాబును సన్మానిస్తున్న ఝాన్సీ


కాజీపేట అర్బన్: కడిపికొండలో..

కాజీపేట: కాజీపేట చౌరస్తాలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఆకారపు లలిత ఆధ్వర్యంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు బయ్యా పద్మావతి, న్యాగోని సవిత, గడప స్వర్ణలత, బోళ్ల సరోజన, గోగ సుదర్శన, కనకతార పాల్గొన్నారు.

కడిపికొండ గ్రామంలో..

కాజీపేట అర్బన్: కడిపికొండ గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు సాధినేని సుధాకర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఐదులాపురం అశోకాచారి, శివాజీ, రొయ్యల రమేష్, పెసరు మహేందర్, శ్రీనివాస్, రవి, వీరమల్లు, నర్సింగరావు, శ్రీనివాసాచారి పాల్గొన్నారు. వరంగల్ నిట్ లోని ఓబీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ లక్ష్మారెడ్డి హాజరయ్యారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సుంకరి వేణుగోపాల్, దిలీప్‌కుమార్, రాజేంద్రప్రసాద్, ఆకుల కుమార్, సాంబయ్య, సురేష్, వెంకటేశ్వర్లు, బండి కుమారస్వామి, బొట్టు శ్రీను పాల్గొన్నారు.

హసన్‌పర్తి మండలంలో..

హసన్‌పర్తి: సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను పురస్కరించుకుని హసన్‌పర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి 56వ డివిజన్ కార్పొరేటర్ నాగమల్ల ఝాన్సీ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. . అలాగే, హసన్‌పర్తిలోని సుజాత పాఠశాల హెచ్‌ఎం ఆకుతోట రాంబాబును సావిత్రిబాయిబూలే అవార్డుతో సత్కరించారు. బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ముక్తీశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు అనుమాండ్ల విద్యాసాగర్, హెచ్‌ఎం అనురాధ, హోప్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి శివకుమార్, పోరండ్ల శ్రీకాంత్, మాటేటి కుమారస్వామి పాల్గొన్నారు. వంగపహాడ్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ దోమ కుమార్ పాల్గొన్నారు. స్వేరోస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చాతళ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో..

భీమారం: 57వ డివిజన్ హనుమాన్‌నగర్–1కాలనీలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కాలనీ కమిటీ అధ్యక్షుడు మనోహర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, శంకర్‌నారాయణ, సారంగం, హేమాద్రి, రఘుపతి, వెంకన్న, సదానందం, రాంబాబు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ

హసన్‌పర్తి: టీపీయూఎస్ క్యాలండర్‌ను హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ శ్రీవాణి ఆవిష్కరించారు. టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి బాలాజీరావు, బోయినపల్లి రాధ, రాకేష్‌ఖన్నా, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ నేతలు

న్యూశాయంపేట: బాలసముద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు వలీఉల్లాఖాద్రీ, బాషుమియా, వేణు, అనిల్, శ్రీనివాస్, అశోక్‌స్టాలిన్, రోహిత్, బద్రీ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో పడిపూజ

హాజరైన డిప్యూటీ మేయర్ ఖాజాసిరాజుద్దీన్

హన్మకొండ చౌరస్తా: హన్మకొండ ఇందిరానగర్‌లోని 41వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం అయ్యప్ప మహాపడి పూజ జరిగింది. డిప్యూటీ మేయర్ ఖాజాసిరాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలు జరగగా గోపిరెడ్డి రాజు నేతృత్వంలో అయ్యప్ప మాలధారులు భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు. అనంతరం మహాన్నదానం నిర్వహించారు. కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ దేవులపల్లి ప్రదీప్, కోమాకుల ప్రశాంత్, రణధీర్ పాల్గొన్నారు.

పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో

కాజీపేట: కాజీపేటలోని శ్రీపంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి పడిపూజను ఘనంగా నిర్వహించారు. గురుస్వాముల పర్యవేక్షణలో ఇరుముడులు కట్టుకుని శబరిమలకు వెళ్తున్న నేపథ్యంలో ఈ పడిపూజను జరిపించారు. వెంకటస్వామి, అచ్చిబాబు, సాగర్, రమేష్, శ్రీధర్, మూర్తి పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న సిరాజుద్దీన్, విద్యాసాగర్ తదితరులు

విశ్వనాథరావుకు బ్రాహ్మణుల నివాళి

మడికొండ: ప్రముఖ వైద్యుడు విశ్వనాథరావుకు బుధవారం మడికొండలో స్థానిక బ్రాహ్మణుల సంఘం నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మాణ సంఘం అధ్యక్షుడు మంత్రవాది ప్రసాద్ మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజం ఒక గొప్ప బంధువుడిని కోల్పోయిందన్నారు. కార్యక్రమంలో అనుముల నవీన్, పింగిళి రగునాథరావు, పరశరం విష్ణువర్ధనాచారి, కేసరి, పులిపాటి దామోదర్, స్థానికులు పాల్గొన్నారు.